క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: నీలగిరి మున్సిపాలిటీలో మంగళవారం 11కేవీ లైన్ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ నవీద్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. దారుపాషాకాలనీ భారత్ గ్యాస్ ఏరియా, ప్రభుత్వ ఆస్పత్రి ఏరియా, శంస్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

సమయపాలన పాటించాలి

కట్టంగూర్ : వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పీహెచ్‌సీ, సబ్ సెంటర్‌లో సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శ్వేత, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ టూటౌన్: ఏబీవీపీ నల్లగొండ నగర నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏబీవీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. నగర అధ్యక్షుడిగా పల్లెగొర్ల విష్ణువర్ధన్, కార్యదర్శిగా గట్టిగొర్ల శివకృష్ణ ఎన్నికయ్యారు. డాక్టర్ నవీన్, మణికంఠ, చందు మణి, సాయి, శివ, శంకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్‌లో చేరిక

నల్లగొండ: ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ సమక్షంలో హైదరాబాద్‌లో సోమవారం అద్దంకి సునిల్‌కుమార్ పీఆర్‌టీయూ టీఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, పూల రవీందర్, బీరెల్లి కమలాకర్‌రావు, పింగలి శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ప్రాజెక్టు పనుల పరిశీలన

మర్రిగూడ : మండల పరిధిలోని శివన్నగూడ, నాంపల్లి మండలంలోని కిష్టరాయనపల్లి ప్రాజెక్టు పనులను మంగళవారం సీపీఎం బృందం పరిశీలించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య సోమవారం తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితోపాటు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలిస్తారని పేర్కొన్నారు.

పిడుగు పడి ఎద్దు మృతి

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం రాత్రి పిడుగు పడడంతో ఓ ఎద్దు మృతి చెందింది. బాధితుడు మెట్టు లింగస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం తనకున్న ఎద్దులను గ్రామ శివారులోని వ్యవసాయ బావి వద్ద గల కొట్టంలో కట్టేసి వచ్చారు. రాత్రి సమయంలో పిడుగు పడడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది.

అనుమానాస్పద స్థితిలో ఎద్దు ..

చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో ఎద్దు మృతి చెందింది. వివరాలు.. రైతు బానోవత్ మున్నా రోజు మాదిరిగా పొలం వద్ద తన ఎద్దును ఆదివారం రాత్రి కట్టేసి వచ్చాడు. కాగా సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్లేటప్పటికి ఎద్దు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉంది. దీంతో మున్నా సోమవారం చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య

నల్లగొండ రూరల్: నల్లగొండ మండల పరిధిలోని కొత్తపల్లికి చెందిన ముగ్గురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ మండల మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగయ్య, కొప్పుల వెంకట్‌రెడ్డి, విఘ్నేష్, అజయ్, గౌతమ్, కల్పన, మల్లేష్, శారద తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

చండూరు: రైతులకు రుణమాఫీ అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చండూరు మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, దోటి వెంకటేష్, సంజయ్, ముజ్జు, కోడి గిరిబాబు, మల్లేష్, ఆంజనేయులు, రాములు, వేణు, దశరథ, శేఖర్, మల్లేష్, లింగయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

నకిరేకల్ : పట్టణంలోని సంతోష్‌నగర్ కాళికామాత ఆలయంలో అమ్మవారి బోనాల సందర్భంగా సోమవారం వడి బియ్యం వండి అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య ప్రారంభించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, ఆలయ ప్రతినిధులు యాదగిరిరెడ్డి, రవీందర్,, నారాయణరెడ్డి, మురళీమోహన్ , పరమేష్, శ్రీను, ప్రకాష్, శ్రీదేవి, ప్రభావతి, యాదయ్య పాల్గొన్నారు.

శిలాఫలకాలకే పరిమితమా !

- కుల వృత్తిదారుల సంక్షేమ భవనాలకు గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన
- చాలాచోట్ల నేటికీ ప్రారంభం కాని పనులు



చిట్యాలలో యాదవ కులస్తుల సంక్షేమ భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం

చిట్యాల: నకిరేకల్ నియోజకవర్గంలో కులవృత్తిదారుల కోసం గత ప్రభుత్వం నిర్మించతలపెట్టిన భవనాలు శంకుస్థాపనకే పరిమితమయ్యాయి. ఆ భవనాల నిర్మాణానికి ఆయా సంఘాల ప్రతినిధులకు కలెక్టర్ ప్రొసీడింగ్ పత్రాలను సైతం అప్పట్లో అందజేశారు. కానీ ఏ ఒక్క భవన నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు.

మండల కేంద్రాల్లో నిర్మించేలా ప్రణాళిక..

చిట్యాల, నార్కట్‌పల్లి, రామన్నపేట మండలాల్లో పలు కుల వృత్తిదారుల సంక్షేమ భవనాల నిర్మాణానికి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతిపాదనలు చేశారు. సీడీఎఫ్, ఎస్‌డీఎఫ్ ద్వారా మంజూరైన నిధులతో మండల కేంద్రాల్లో ఈ భవనాలను నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. ఈ సంక్షేమ భవనాల్లో కుల వృత్తిదారుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేవిధంగా అన్ని వసతులతో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో ఈ సంక్షేమ భవనాల నిర్మాణాలకు అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు సైతం చేశారు. అయినా నేటికీ ఆ భవనాల నిర్మాణ పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

చిట్యాలలో..

చిట్యాలలో శాలివాహన, మత్స్యకారుల సంఘం, యాదవ కుల వృత్తిదారుల సంక్షేమ భవనాలు ఒక్కోదానికి రూ.10 లక్షల చొప్పున, గౌడ కుల సంక్షేమ భవనానికి రూ.20 లక్షలు, ఆర్‌ఎంపీల సంక్షేమ భవనానికి స్థలంతోపాటు రూ.10 లక్షలు మంజూరయ్యాయి. ఎస్టీ సంక్షేమ భవనానికి రూ.10 లక్షలు, యాదవ సంక్షేమ సంఘం భవనానికి రూ.20 లక్షలు, సంజీవయ్య నగర్‌లో రూ.10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యారు. మండలంలోని వనిపాకల గ్రామంలో గౌడ సంక్షేమ భవనానికి, ఉరుమడ్లలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఆ భవనాల నిర్మాణానికి కలెక్టర్ ప్రొసీడింగ్ పత్రాలను సైతం ఆయా సంఘాల ప్రతినిధులకు అప్పట్లో అందజేశారు. అనంతరం ఈ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలను గత ఏడాది సెప్టెంబర్‌లో చేశారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ భవనానికి, రజక వృత్తిదారుల సంక్షేమ భవనానికి, గౌడ వృత్తిదారుల సంక్షేమ భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. శాలివాహన, యాదవ కుల వృత్తిదారుల సంక్షేమ భవనాలకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. వీటిలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘ భవనం, రజక వృత్తిదారుల సంక్షేమ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతుండగా మిగిలిన భవనాలు శంకుస్థాపనకే పరిమితమయ్యాయి.

భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి



చిట్యాలలో అన్ని కుల వృత్తిదారులకు సంక్షేమ భవనాల నిర్మాణానికి స్థలాలు, నిధులు కేటాయించి శంకుస్థాపన చేసి పది నెలలు గడుస్తోంది. అయినా నేటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. సంక్షేమ భవనాలకు అవసరమైన నిధులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేసేందుకుగాను అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి.

–నారబోయిన శ్రీనివాస్, యాదవ సంఘం నాయకుడు, చిట్యాల

రామన్నపేటలో..

రామన్నపేట మండల కేంద్రంలో వడ్డెర కులస్తుల సంక్షేమ భవనం, పద్మశాలి సంక్షేమ భవనం, ఎస్సీ కమ్యూనిటి హాల్, ఆర్‌ఎంపీల సంక్షేమ భవనాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఈ భవనాల నిర్మాణానికి పది నెలల క్రితమే శంకుస్థాపన చేశారు. కానీ పనులు మాత్రం నేటికీ ప్రారంభం కాలేదు. ప్రజాప్రతినిధులు స్పందించి సంక్షేమ భవనాలను పూర్తి చేసేందుకుగాను సహకరించాలని ఆయా కుల వృత్తిదారులు, ఆర్‌ఎంపీలు కోరుతున్నారు. ఈ విషయమై పీఆర్ ఏఈ మల్లికార్జున్ వివరణ కోరగా సీడీపీ ప్రొసీడింగ్ లెటర్స్ ఉన్న సంక్షేమ భవనాల నిర్మాణ పనులు మాత్రమే చేపడతామని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఎస్‌డీఎఫ్ నిధులు రద్దయ్యాయని పేర్కొన్నారు.

స్వచ్ఛ మునుగోడుగా తీర్చిదిద్దాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను అతి త్వరలో పరిష్కరించి మునుగోడు మండల కేంద్రాన్ని స్వచ్ఛ మునుగోడుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని పలు కాలనీలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతోపాటు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు వారం రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. నివాసాల మధ్య నిలిచిన మురుగును గ్రామ శివారులోకి పంపాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ పూజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతుల స్వీకరణ



నల్లగొండ టూటౌన్: కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పెద్దవూర మండల నాయకులు

నల్లగొండ టౌన్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్, మంజుల, ములుగురి కృష్ణ, భిక్షం, వెంకన్న, వహీదాబేగం, బంటు రవి, బి.సాయిలు, గాయత్రి, విమల, మల్లేశ్వరి, వనిత, వెంకటకృష్ణ, వేముల నాగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యజమాని పేరుతో నోటీసు ఇవ్వాలని..

విలీన గ్రామాలకు సంబంధించిన గ్రామ కంఠం భూముల్లో ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్ను డిమాండ్ నోటీసులు ఇవ్వాలని కోరుతూ సీపీఎం నాయకులు సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. పాలడుగు నాగార్జున, సలీం, సత్తయ్య, తుమ్మల పద్మ, అద్దంకి నర్సింహ, దండంపల్లి సరోజ, గాదె నర్సింహ, బూతం అరుణ, సత్యనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిలిపివేయాలని..

నల్లగొండ టూటౌన్: పెద్దవూర మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ మండల నాయకులు సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. బ్రిడ్జి కాకుండా నాలుగు వరుసల రహదారి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, గుంటక వెంకట్‌రెడ్డి, బొల్లిగొర్ల శివ, కాటేపల్లి వెంకటేశ్వర్లు, బోయ కొండారెడ్డి, కత్తి విజయ్‌రెడ్డి, కుంటిగొర్ల సైదులు, పున్నారెడ్డిలు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో 8 దరఖాస్తులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎనిమిది దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు తెలిపారు. పెన్షన్ 4, రెవెన్యూ 2, పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి 2 చొప్పున దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సన్ని అబ్రహం, పీఆర్ ఏఈ జమీల్ అహ్మద్, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం సైదులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో 9 ..

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 9 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఆరు రెవెన్యూ, ఒకటి పంచాయతీరాజ్, ఒకటి విద్యుత్ శాఖ, ఒకటి వ్యవసాయశాఖకు సంబంధించినవి. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, సూపర్‌వైజర్ యాకుబ్, ఎంపీఓ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానం పొందిన ఉపాధ్యాయులు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని కేశరాజుపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పద్మావతి, వెంకటేశ్వర్లు, వెంకట్ రాజు, శ్రీలక్ష్మి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డిలను సోమవారం ఆ పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు కలిసి శాలువా, పూలమాలలు మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయరాములు, సులోచన, కరుణ, సతీష్ కుమార్ సునీత కృష్ణజ్యోతి మహేశ్వరి, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, సౌజన్య, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

'రుణమాఫీ అమలులో విఫలం'

మునుగోడు: రైతులకు రుణమాఫీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ ఆరోపించారు. సోమవారం మునుగోడులో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గంలో 16వేల మంది రైతులు రూ.లక్ష లోపు రుణాలు తీసుకుంటే కేవలం 9 వేల మందికి మాత్రమే రుణమాఫీ వర్తించిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మారగోని అంజయ్యగౌడ్, పోలగోని సైదులుగౌడ్, ఐతగోని విజయ్‌గౌడ్, ఈద శరత్‌బాబు, యడవల్లి సురేష్, బోయపర్తి సైదులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

కనగల్ : న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల సోమవారం మండల కేంద్రంలోని చెల్లాయిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం ..

కనగల్ మండల పరిధిలోని తేలకంటిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫాంలను హెచ్‌ఎం రజిత, మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ నర్సింహ, నామ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

సేవాదళ్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం



ప్రసన్నాచార్యులను సన్మానిస్తున్న నిర్వాహకులు

రామగిరి (నల్లగొండ): సేవాదళ్ ధరణి ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలో గురు పూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రకర్త శ్రీమాన్ సీహెచ్.ప్రసన్నాచార్యులను నిర్వాహకులు సన్మానించారు. అనంతరం ఆర్షజ్ఞాన సుదాంబుధి బిరుదు ప్రదానం చేశారు. రామరంగాచార్యులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య భగవాన్, కార్తిక్, ఆర్‌కె.వేదాంతం తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న సరస్వతి స్వామీజీ



ఆలయంలో పూజలు చేస్తున్న బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ

కనగల్ : దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని సోమవారం శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ (శ్రీ నైమిశారణ్య పీఠం, హిందూ ధార్మిక పరిషత్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం స్వామీజీ భక్తులకు ప్రవచనాలు వినిపించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు చిలకమర్రి శ్రవణ్‌కుమార్‌చార్యులు, గాదె మహేశ్వరరావు, దామోదర్‌రావు, ఫణికుమార్ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ నగేష్‌గౌడ్, చనగాని రమేష్‌గౌడ్ సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య, సీహెచ్.లింగయ్య సిబ్బంది పాల్గొన్నారు.

24న విద్యుత్ గ్రీవెన్స్ డే

నాంపల్లి : మండల కేంద్రంలోని ఏడీఈ కార్యాలయంలో ఈ నెల 24న విద్యుత్ గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు ఏడీఈ సాగర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలోని నాంపల్లి, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపూడ్ మండల ప్రజలు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్‌కార్డు, కరెంట్ రశీద్ బిల్లు తీసుకుని రావాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రీవెన్స్ డే ఉంటుందని పేర్కొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

కనగల్ : మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల పరమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. పరమేశ్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో కనగల్ ఉన్నత పాఠశాలలో అతడితోపాటు చదువుకున్న 2007–08 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ.45,700 నగదు సేకరించి సోమవారం పరమేశ్ భార్య ప్రసన్నకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో చనగాని నాగరాజు, కొంపల్లి వెంకన్న, కే జాని, నరహరి, సీహెచ్ శంకర్, సుధీర్, డి.రవి, ఎం.నగేష్ తదితరులున్నారు.



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

వేగవంతంగా సంక్షేమ పథకాల అమలు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు వేగవంతగా అమలు చేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలకు ఆరు వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు పందిరి గీతారమేష్, కోనేటికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పేదలకు వరం

నకిరేకల్ : కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసాగా నిలుస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలంలోని 67 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను నకిరేకల్ సాయి కల్యాణ మండపంలో సోమవారం ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నార్కట్‌పల్లి బస్ డిపోను పునరుద్ధరిస్తామన్నారు. నకిరేకల్‌లో 100 పడకల వైద్యశాల భవనాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జమురుద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్‌ఐ రాంప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి, కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, గాజుల సుకన్య, చౌగోని రజిత శ్రీనివాస్, యాసారం లక్ష్మీవెంకన్న, బానోతు వెంకన్న, చౌగోని రాములమ్మ సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని ఆందోళన



నల్లగొండ రూరల్ : ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గత ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. పార్టీ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత లేదన్నారు. 50 ఏళ్లు దాటిన వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, బీసీ గురుకులాలు పెంచాలని గీత, చేనేత కార్మికులకు రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేష్, ఆర్‌ఐ కనకయ్య, చంద్రశేఖర్, సాంబయ్య, మునికుమార్, మహేష్, కోటి, నరేందర్‌గౌడ్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: బీసీ రిజర్వేషన్‌లను పెంచాలని డిమాండ్ చేస్తూ చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు చికిలంమెట్ల అశోక్ పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్‌లను 23 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ రాగ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. బీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుంటోజు నాగాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దగోని అంజన్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, మండల ప్రధానకార్యదర్శి బొడిగె లక్ష్మయ్య, వాసుదేవ్, గంజి గోవర్ధన్, అనిల్‌కుమార్, వెంకటేశం, నర్సింహ, తిరుమలేష్ పాల్గొన్నారు.

మర్రిగూడ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించినవిధంగా రాష్ట్రంలో బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పగిళ్ల లింగస్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారకరామన్‌కు ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పి.రాజేందర్‌నాయక్, గ్యార గోపాల్, పందుల రాములుగౌడ్, గ్యార గిరి, లింగం , శేఖర్, చాపల వెంకటేష్, నవీన్, సైదులు, రమేష్, గణేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని వినతి



చండూరు: వినతి పత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

మునుగోడు: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ముదిరాజ్ సంఘం నాయకులు ఆ మండల అధ్యక్షుడు సూర శంకర్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్.నరేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర శంకర్ మాట్లాడుతూ బీసీ డీలో ఉన్న ముదిరాజ్‌లను బీసీ ఏ కేటగిరిలోకి మార్చాలని, అదేవిధంగా ముదిరాజ్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల కార్యదర్శి వీరమల్ల సైదులు, సుక్క శ్రీశైలం, వనం భిక్షం, కొంక యాదయ్య, పులకరం ఆంజనేయులు, వెంకటేష్, మహేష్, రమేష్, శ్రీను, గిరి పాల్గొన్నారు.

బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

చండూరు: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని కోరుతూ బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మాదగోని వెంకన్నగౌడ్, గుండు శ్రీకాంత్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, సముద్రాల వెంకన్న, పిన్నింటి నరేందర్‌రెడ్డి, బూతరాజు శ్రీహరి, నాగార్జున, శ్రీధర్, శ్రీను, శివ, సాయి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


కనగల్ : మండల పరిధిలోని తేలకంటిగూడెం గ్రామానికి చెందిన కొమ్మరాజుల సాయమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లరు. దీంతో మంత్రి రూ.10వేల నగదును సోమవారం రాంబాబు ద్వారా సాయమ్మ కుటుంబ సభ్యులకు పంపారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

శాలిగౌరారం: మండలంలోని మనిమద్దె గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కాసోజు సోమయ్య చారి ఇటీవల మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన కందుకూరు భీష్మాచారి సోమవారం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డెంకల సత్యనారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన కారింగు శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం కారింగు శ్రీనును నాగోల్ ఎస్‌ఐ తుప్పరి శ్రీనివాస్ పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన ఊట్కూరు గ్రామానికి చెందిన సాంస్కృతిక సారథి కళాకారుడు వేముల నరేశ్ కుటుంబాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం పరామర్శించారు. నరేశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, అన్నెబోయిన సుధాకర్, గూని వెంకటయ్య, బండారు మల్లయ్య, భూపతి అంజయ్య, పాకాల సతీష్, నరేశ్, వేముల గోపీనాథ్, దేవేందర్, శ్రీను, కృష్ణ, భిక్షం, తదితరులు ఉన్నారు.

ఘనంగా దాశరథి జయంతి



దాశరథి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్జీ కళాశాల అధ్యాపకులు

రామగిరి(నల్లగొండ): నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో మహాకవి దాశరథి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'దాశరథి సాహిత్యం సామాజిక స్పృహ ' అనే అంశంపై విస్తృతోపన్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ బెల్లి యాదయ్య, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యాపకులు డాక్టర్ ఎస్.దీపిక, ఎన్.లవేందర్ రెడ్డి, డాక్టర్ వెల్దండి శ్రీధర్,జి.గోవర్ధనగిరి జి.ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: దాశరథి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెన్షనర్స్ భవన్‌లో దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవి, సాహితీవేత్తల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, జిల్లా పుల్లయ్య, ఆంజనేయులు, రామలింగయ్య, చొల్లేటి ప్రభాకర్, వెంగళరావు, రమేష్‌లు పాల్గొన్నారు.

కనగల్ : మండలంలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో కవి, రచయిత దాశరథి చిత్రపటానికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మ, ప్రముఖ రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహమ్మద్ ఎజాజ్, స్వర్ణలత, రమేష్‌రెడ్డి, మధుసూదన్, రజిత, హిందూ రాణి, విజయశ్రీ, శశిరేఖ, నరేందర్‌రెడ్డి, ఉమారాణి, వాసు, రాజు, నరసింహ పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్ : నివాళులర్పిస్తున్న కవులు, రచయితలు